క్లుప్తంగా

రేపటి నుంచి కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు



ఉప్పునుంతల: జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలో బుధవారం నుంచి కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే నిర్వహిస్తునట్లు పీహెచ్‌సీ వైద్యాధికారిణి స్వప్న తెలిపారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలో కుష్టు వ్యాధిగ్రస్తుల సర్వేపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. కుష్టు వ్యాధి లక్షణాలు, సర్వే నిర్వహించే తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కుష్టు రోగులకు వచ్చే సమస్యలు వాటి నివారణ వంటి అంశాలను వివరించారు. సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ప్రభావతి, ఫార్మసిస్టు శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.2.50 లక్షల విరాళం



వెల్దండ: మండలంలోని చెర్కూర్ దేవాలయాల నిర్మాణాలకు సోమవారం ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2.50 లక్షలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.1.50లక్ష, కోటమైసమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష చెక్కులను ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, నాయకులు మహేష్, రాకేష్, వంశీ, హుస్సేన్, శశికాంత్, వెంకటయ్య, రాజు, భిక్షపతి, చైతన్య, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ తిప్పర్తి అరుణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తునట్లు ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

శివుడికి ప్రత్యేక పూజలు



వెల్దండ: మండలంలోని గుండాలలో అంబారామలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం ఆలయంలో మాసశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం విశేషపూజా, అలంకరణ చేశారు. కార్యక్రమంలో అర్చకులు శివకుమార్‌శర్మ, సంతోష్‌శర్మ, సురేష్‌శర్మ, నరహరిశర్మ తదితరులు ఉన్నారు.

వీల్‌చైర్‌లు ఏర్పాటు చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: సెప్టెంబర్ 15, 20న నిర్వహించే టెట్, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ పరీక్షకు హాజరయ్యే దివ్యాంగులకు ర్యాంపులు, వీల్‌చైర్‌లు ఏర్పాటు చేయాలని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కోట్ల గౌతం, కార్యదర్శి పుల్జాల బాలీశ్వర్‌లు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అనంతరం కలెక్టర్‌కు పోస్ట్ ద్వారా ఉత్తరాన్ని పంపించారు.

శాంతి ర్యాలీ

కొల్లాపూర్ రూరల్: మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా సోమవారం పట్టణంలో క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో దేశ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

తాడూరు: మండలంలోని యత్మతాపూర్ గ్రామ పాఠశాల విద్యార్థులకు దాత రాజేందర్ రెడ్డి సహకారంతో సోమవారం విద్యా సామగ్రిని సర్పంచ్ కుర్మయ్య అందజేశారు. షూ, టై, బెల్ట్‌లు, పుస్తకాలు, పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాసాచారి, పర్వత్‌రెడ్డి, ప్రసాద్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

టై, బెల్ట్‌ల పంపిణీ

వెల్దండ: మండలంలోని రాచూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం వార్డు సభ్యుడు పడకంటి వెంకటేష్ సొంత డబ్బులతో టై, బెల్ట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, శ్రీలత, నాయకులు రామార్జున్, గుత్తి సుధీర్‌కుమార్, శ్రావణ్‌కుమార్, రాజు, బాలకృష్ణ, జగదీష్, శివ, శ్రీనివాస్, సాయితేజ, సతీష్ ఉన్నారు.



అచ్చంపేటలో ..



కల్వకుర్తి గుండూరులో..

స్వాతంత్య్ర వేడుకలకు ముస్తాబు

తిరంగా ర్యాలీలు, జెండాల పంపిణీ



చాక్‌పీస్‌పై వందేమాతరం గేయం



కొల్లాపూర్‌లో భారీ జాతీయ పతాకాన్ని ఊరేగింపుగా తీసుకొస్తున్న విద్యార్థులు

కొల్లాపూర్: స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని ఏషియన్ డైమండ్ స్కూల్ విద్యార్థులు భారీ త్రివర్ణ పతాకాన్ని చేతబూని ర్యాలీ నిర్వహించారు. కిలోమీటర్ పొడవుగల జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి గాంధీ చౌరస్తా వరకు ఊరేగింపు సాగింది. ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ క్యాథరిన్ సెబాస్టియన్, అధ్యాపకులు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

అచ్చంపేట రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, సిబ్బంది జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుంకరి బాలరాజు, లింగం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బిజినేపల్లి: జెండా పండుగ సందర్భంగా సోమవారం ప్రభుత్వ కార్యాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలు, పూలు, రంగు కాగితాలతో అలంకరించారు.

అమ్రాబాద్: మండలంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు శుభ్రం చేశారు. జాతీయ జెండాలను ఎగర వేసేందుకు అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలను ముస్తాబు చేశారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని గుండూరులో ఆజాదీకా అమృతోత్సవం, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు కల్లోజు ఆచారి జాతీయ జెండాలను అందజేశారు. గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం ఎల్లికల్‌తో పాటు పలు గ్రామాలలో పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సిరెడ్డి, సర్పంచ్ కృష్ణారెడ్డి, కృష్ణగౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చాక్‌పీస్‌పై వందేమాతరం

పట్టణానికి చెందిన విద్యార్థి యశ్వంత్ మరో సారి తన కళను ప్రదర్శించాడు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా చాక్‌పీస్‌పై ఇంగ్లిష్‌లో వందేమాతర గీతాన్ని రూపొందించాడు. బియ్యం గింజపై, పెన్సిల్ మొనపై జాతీయ జెండాను చెక్కి ఔరా అనిపించుకున్నాడు.

బిజినేపల్లి: మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమలో భాగంగా జాతీయ జెండాలను చేతబూని ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండలంలోని గౌరారంలో పోస్ట్ మాస్టర్ శివయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిక్కు సాహెబ్, రవికుమార్, మైనుద్దీన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ గంగమోహన్ జాతీయ జెండాలను అందజేశారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరేలా చూడాలన్నారు. ఎంపీఓ లక్ష్మణ్ నాయక్‌తో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు జాతీయ జెండాలను ఎంపీడీఓ జయసుధ పంపిణీ చేశారు. ఎంపీఓ వెంకటేష్, సూపరింటెండెంట్ నర్సింహ్మారావు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



తెలకపల్లి గౌరారంలో..



తాడూరులో..



చారకొండలో..

బీఆర్‌ఎస్ నాయకుల సంబరాలు

కందనూలు: 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి వేసిన కేసులో సరైన ఆధారాలు లేవని పేర్కొంటూ హైకోర్టు కేసును కొట్టెసింది. దీంతో సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై బీఆర్‌ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండలకేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ హనుమంతురావు, పర్వతాలు, సత్యనారాయణ, కువలేశ్వర్‌రెడ్డి, జగదీష్, కృష్ణయ్య, గోవర్దన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు

అర్హుల జాబితా సిద్ధం చేయాలి



అచ్చంపేటలో మాట్లాడుతున్న ఆర్డీఓ గోపిరాం

కల్వకుర్తిరూరల్: ఇటీవల రెవెన్యూ డివిజన్ పరిధిలో గృహలక్ష్మి పథకానికి సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయాలని ఆర్డీఓ శ్రీను అన్నారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలతో గృహలక్ష్మి పథకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 12200 మంది గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో కల్వకుర్తి తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, గుండూరు తహసీల్దార్ కిరణ్మయి, ఊర్కొండ తహసీల్దార్ చెన్నకిష్టన్న, చారగొండ తహసీల్దార్ ప్రమీల, కల్వకుర్తి ఎంపీడీఓ ఆంజనేయులు, వంగూరు ఎంపీడీఓ విజయభాస్కర్, ఊర్కొండ ఎంపీడీఓ ప్రభాకర్‌తో పాటు డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: గృహలక్ష్మి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయాలని ఆర్డీఓ గోపిరాం అధికారులకు సూచించారు. సోమవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా దరఖాస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శైలేష్‌కుమార్, ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుంచి గృహలక్ష్మి పథకానికి 1780 దరఖాస్తులు వచ్చాయని డిప్యూటీ తహసీల్దార్ మహమూద్ అలీ తెలిపారు. మండల కేంద్రం నుంచి అత్యధికంగా 230 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. దరఖాస్తులను గ్రామాల వారిగా వేరు చేసి ఎంపీడీఓ కార్యాలయంలో అప్పగించామన్నారు.

ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

చారకొండ: ప్రజావాణితో తక్షణమే సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ కేసీ ప్రమీల అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మండలంలోని ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఓ చిన్న హుసేన్, ఏపీఎం బాలచందర్, వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారి మదర్, తదితరులు పాల్గొన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణికి ప్రత్యేకాధికారితో పాటు మండల స్థాయికి చెందిన పలు శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. కార్యక్రమంలో ఏఓ నాగార్జునరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఏఆర్‌ఐ తిర్పతమ్మ, రాంచందర్ పాల్గొన్నారు.



చారకొండలో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రమీల

చదువుతోపాటు క్రీడలు అవసరం

తాడూరు: చదువుతోపాటు క్రీడలు అవసరమని ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ అధికారి తిరుపతయ్య అన్నారు. మండలంలోని ఐతోల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం దాత రాఘవేందర్‌రెడ్డి, వెంకటేష్ రూ.23 వేల విలువ చేసే క్రీడా సామగ్రి, దుస్తులు ఆయన అందజేశారు. అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాలు పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు అంజయ్య, లక్ష్మణ్, సుధాకర్ పాల్గొన్నారు.



గుండెపోటుతో పారిశుద్ధ్య కార్మికుడి మృతి

లింగాల: మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్న శ్రీశైలం(45) సోమవారం గుండె పోటుతో మృతి చెందాడు. కార్మికుడి మృతిపై సర్పంచ్ కోనేటి తిర్పతయ్య, వార్డు సభ్యులు, సహచర కార్మికులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియల నిమిత్తం సర్పంచ్ రూ. 5 వేలు ఆర్థికసాయం చేశారు. మృతుడికి భార్య రుక్మమ్మ, ఇద్దరు సంతానం ఉన్నారు.

అనారోగ్యంతో..

చారకొండ: మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన జంతుక గురువేశ(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. సర్పంచ్, ఎంపీటీసీలు నివాళి అర్పించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

లోకాయుక్తలో ఫిర్యాదు

కొల్లాపూర్: పట్టణ ఎస్ఐ బాలవెంకటరమణపై లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు పట్టణానికి చెందిన అవుట రాజశేఖర్ వెల్లడించారు. గతంలో తనపై తప్పుడు కేసులు నమోదు చేసినందుకు జూలై 28 తేదీన లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు సోమవారం ఆయన విలేకరులకు తెలిపారు. లోకాయుక్త స్థానిక ఎస్ఐకు నోటీసులు జారీచేసిందని పేర్కొన్నారు.

గాంధీ విగ్రహానికి స్వీపర్ల వినతి



నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షల్లో భాగంగా సోమవారం స్థానిక గాంధీ పార్కులో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్వీపర్ల సంఘం ఉపాధ్యక్షుడు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ 52 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్ శ్రీనివాసులు, అర్జున్, రామస్వామి, వెంకటయ్య, అలివేలమ్మ, వెంకటయ్య గౌడ్, ఈశ్వరమ్మ, పరమేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బారేషహేద్ దర్గా పునర్నిర్మాణం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్ల గ్రామ సమీపంలో బాల పీర్ల దగ్గర ఉన్న బారేషహేద్ దర్గాను దాతల సహకారంతో ముస్లిం మత పెద్దలు పునర్నిర్మించారు. ఈ సందర్భంగా సోమవారం ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

గాంధీజీ చిత్ర ప్రదర్శన



కల్వకుర్తి టౌన్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు అశోక థియేటర్‌లో గాంధీజీ సినిమా చూయించినట్లు కల్వకుర్తి ఎంఈఓ బాసునాయక్ పేర్కొన్నారు. వారం రోజుల పాటు చిత్రపదర్శన ఉంటుందని ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ నసీర్, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కొత్తపేట సింగిల్ విండో భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

పెద్ద కొత్తపల్లి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తపేట సింగిల్ విండో నూతన భవన గోదాములను ఆయన ప్రారంభించారు. కల్వకోల్‌లో గ్రామ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కాలువ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా 108, 102 అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. సాతాపూర్ గ్రామానికి మంజూరైన 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లను రైతులకు పంపిణీ చేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కొత్తపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జొన్నలబొగుడ రిజర్వాయర్ నుంచి బాచారం హైలెవల్ కాల్వ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో పీసీసీబీ డైరెక్టర్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రాము యాదవ్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కిషన్ నాయక్, సింగిల్ విండో కార్యదర్శి వెంకటస్వామి గౌడ్, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కల్వకోల్ సర్పంచ్ ఉజ్వల, ఎంపీటీసీలు రాంచంద్రయ్య, వెంకటస్వామి, ప్రతాపరెడ్డి, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ, గణేష్‌రావు, చంద్రయ్య, ధర్మారెడ్డి, పరమేష్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్టు సందర్శన

కొల్లాపూర్ రూరల్: మండలంలో మొలచింతలపల్లి సమీపంలో ఉన్న ఫారెస్టును ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సోమవారం ఫారెస్టు రేంజర్ శరత్‌చంద్రరెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అడవిలో ఉన్న ఎల్కనామ్ పెంట, కోతిగుండు ప్రాంతాలతో పాటు సమీపంలో ఉన్న పర్కోలేషన్ ట్యాంక్‌లను పరిశీలించారు. జంతువులకు తాగునీటి సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అడవి సంరక్షణపై తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. ఈ ప్రాంతంలో 9 పులులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెండు పులి పిల్లలు ఇతర ప్రాంతం వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధే లక్ష్యం



కొల్లాపూర్: పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 9, 18, 20 వార్డులలో ఆమె పర్యటించారు. పలు ప్రాంతాల్లో మురుగు కాల్వలు నిర్మాణాలకు ఆమె భూమి పూజ చేశారు. పనులను నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సహకారంతో మురుగు కాల్వలు, సీసీ రహదారుల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ విద్యాసాగర్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖరాచారి, వాసు, కలీమ్, నజీర్, కరీమ్, శివ తదితరులున్నారు.

జూనియర్ అసిస్టెంట్‌గా ప్రశాంత్

కోడేరు: వీఆర్‌ఏల క్రమబద్ధీకరణలో భాగంగా వీఆర్‌ఏలను సర్దుబాటు చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి జూనియర్ అసిస్టెంట్‌గా తలారి ప్రశాంత్, రికార్డు అసిస్టెంట్‌గా వెంకటస్వామి, ఆంజనేయులు, తిరుపతయ్య, అటెండర్‌గా నిరంజన్‌లను విధుల్లోకి తీసుకున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మి తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



కందనూలు: జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పేపర్ శ్రీను అన్నారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్లో జిల్లా మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేపర్ శ్రీను మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు టీయూ డబ్ల్యూజే (ఐజేయూ) అండగా ఉంటుందన్నారు. నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ టీయూడబ్ల్యూజే, ఐజేయూ వనపర్తి జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కర్ణయ్య, ఐజేయూ జిల్లా నూతన అధ్యక్షుడు గోలి సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్, దత్తేందర్, పాల్గొన్నారు.

తక్షణమే రుణమాఫీ చేయాలి

కందనూలు: తక్షణమే రుణమాఫీ చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వంగ లక్ష్మణ్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల రుణమాఫీపై ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కుర్మన, విజయ్‌గౌడ్, మహేష్‌గౌడ్, వంశీరెడ్డి, నాగరాజు, రాజునాయక్, శివ, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

రేపటి సమ్మెను విజయవంతం చేయండి



నాగర్‌కర్నూల్ పాత కలెక్టర్ కార్యాలయం నిరసన వ్యక్తం చేస్తున్న రెండవ ఏఎన్‌ఎంలు



కొల్లాపూర్‌లో..

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న జరిగే నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ, ఏఎన్‌ఎంల సంఘం నాయకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. 16 సంవత్సరాలుగా సెకండ్ ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నా ఇప్పటికీ పర్మనెంట్ చేయకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంల సంఘం నాయకులు కృష్ణవేణి, లక్ష్మి, కళావతి, పరిమిళ, హైమావతి, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ రద్దుచేయాలి

కొల్లాపూర్: రెండో ఏఎన్‌ఎం నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్ఐ గోవింద్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, మంజుల, శ్వేత, వెంకటమ్మ, యశోద, సుజాత, పుష్పలత, చంద్రకళ, వెంకటలక్ష్మి తదితరులున్నారు.